ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. **సోమనాథ్ ఆలయ ధ్వజం దేశ వైభవానికి సంకేతంగా దేశప్రజలకు స్ఫూర్తి ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.**
2. **దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.**
3. మన దేశంలో 2014లో 350 అంకుర పరిశ్రమల నుంచి ఇప్పుడు రెండు లక్షలకు పైగా స్టార్ట్ అప్ కలకీ చేరుకున్నామని కేంద్ర సాంకేతిక పరిజనాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
4. ICC పురుషుల ODI Team తాజా Ranking లలో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

**PM – SOMNATH:**

సోమనాథ్ క్షేత్రం అత్యున్నతమైనదని, శాశ్వతమైనదని అది దేశం నాగరికత ధైర్యసాహసాలను, అచంచలమైన భక్తిని చాటిచెబుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. గుజరాత్‌లోని పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ప్రారంభోత్సవం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నేడు నిర్వహించిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవం'లో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, పవిత్ర సోమనాథ్ ఆలయంపై ఎగురుతున్న పతాకం భారత్ విశ్వాసం, విజయానికి చిహ్నమని, కోట్లాది మంది భారతీయుల సామూహిక చైతన్యానికి దైవిక ప్రకటన అని పేర్కొన్నారు. ఈ పతాకం దేశ కీర్తిని కలకాలం చాటుతూ ప్రతి పౌరుడికి స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మోదీ అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి మోదీ**

వెయ్యి ఏళ్ల క్రితం సోమనాథ్‌పై అనేక దాడుల్లో మొదటిది జరిగిందని గుర్తు చేసిన ప్రధానమంత్రి, ఇటువంటి దాడులకు పాల్పడిన వారు ఈ దేశపు విలువలను ముక్కలు చేయగలమని భావించారని, కానీ వారు తప్పుగా ఆలోచించారని అన్నారు.

**బైట్ ... ప్రధానమంత్రి మోదీ**

అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయని, దాడులు చేసినవారు చరిత్రలో కలిసిపోయినా భారత్ ఆత్మ మాత్రం శాశ్వతంగా నిలిచి ఉంటుందని ప్రపంచానికి చాటిచెప్పాయని మోదీ అన్నారు.

**NSD**

**PUDUCHERRY-SWEARING IN:**

పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్డీయే కూటమి నాయకుడు ఎన్. రంగసామి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం లోక్ నివాస్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో పదవీ స్వీకార ప్రమాణం చేయిస్తారు. కేంద్ర మంత్రి బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జ్ డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పుదుచ్చేరి ఇన్‌చార్జ్ నిర్మల్ కుమార్ సురానా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వి. పి. రామలింగం కూడా ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొంటారు. రేపు సాయంత్రం పుదుచ్చేరి చేరుకోనున్న బీజేపీ సీనియర్ నాయకులకు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికి, అనంతరం భారీ వాహన ర్యాలీ నిర్వహిస్తారు. నితిన్ నబిన్ కేంద్రపాలిత ప్రాంతంలోని కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతారు.

**NSD**

**WB-TERMINATION:**

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని నాన్-స్టాట్యూటరీ బోర్డులు, సంస్థలు, ఇతర విభాగాలు ప్రభుత్వ రంగ సంస్థల్లో నామినేట్ చేయబడిన సభ్యులు, డైరెక్టర్లు ఛైర్మన్ల పదవీకాలాన్ని తక్షణమే రద్దు చేస్తూ ప్రభుత్వం ఈరోజు నిర్ణయం తీసుకుంది. పదవీ విరమణ పొందిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సేవల్లో కొనసాగుతున్న అధికారుల సేవలను కూడా ఈరోజుతో నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ముఖ్యమంత్రి సువేందు అధికారి ఈరోజు తొలి మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లతో ఆయన వరుస సమావేశాలు నిర్వహించారు.

**NSD**

**GOVT - PETROLEUM PRODUCT:**

దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల కొరత ఏమీ లేదని, భారతదేశం వద్ద 60 రోజులకు సరిపడా ముడి చమురు, 60 రోజులకు సరిపడా సహజ వాయువు 45 రోజులకు సరిపడా ఎల్‌పిజి నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. న్యూఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పశ్చిమాసియా వ్యవహారాల అనధికారిక మంత్రుల బృందం 5వ సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. పశ్చిమాసియా ఘర్షణల తాజా పరిణామాలను సమీక్షించిన ఈ సమావేశం, ప్రజలపై వీటి ప్రభావం కనిష్టంగా ఉండేలాగ దేశ సంసిద్ధతను బలోపేతం చేసే మార్గాలపై చర్చించింది. అంతర్జాతీయంగా అస్థిరత నెలకొన్నప్పటికీ, ఘర్షణలు మొదలై 70 రోజులు దాటినా పెట్రోలియం ధరలు స్థిరంగా ఉన్న అతికొద్ది దేశాలలో భారతదేశం ఒకటని, దేశ, విదేశీ మారకద్రవ్య నిల్వలు 703 బిలియన్ అమెరికన్ డాలర్ల వద్ద ఆశాజనకంగా ఉన్నాయని సమావేశంలో తెలిపారు. చమురు శుద్ధిలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతిలో నాలుగవ అతిపెద్ద దేశంగా ఉన్న భారత్, 150కి పైగా దేశాలకు ఎగుమతులు చేస్తూనే దేశీయ డిమాండ్‌ను పూర్తిస్థాయిలో తీరుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిని క్షేత్రస్థాయిలో అమలు

చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధికారులను ఆదేశించారు. మెట్రో రైళ్లు, ప్రజా రవాణాను వినియోగించడం కార్ పూలింగ్ ద్వారా పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని ప్రధాని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే, అనవసరమైన విదేశీ పర్యటనలకు దూరంగా ఉండటం, దేశీయ పర్యాటకానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఏడాది పాటు అనవసరమైన బంగారం కొనుగోళ్లను నిలిపివేయడం ద్వారా విదేశీ మారకద్రవ్య నిల్వలను కాపాడాలని ఆయన కోరారు.

**NSD**

**FUR REV JITENDRA SINGH- TECH DAY**:

ప్రపంచ సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు చేసిన 7 శక్తివంతమైన విజ్ఞప్తులను పాటించాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పౌరులను కోరారు. సాధ్యమైన చోట వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం, ఇంధన వినియోగాన్ని తగ్గించడం, ఏడాది పాటు విదేశీ ప్రయాణాలను నివారించడం, స్వదేశీ ఉత్పత్తులను అవలంబించడం వంటి ఏడు విజ్ఞప్తులను ప్రధాని మోదీ నిన్న ప్రజలకు చేశారు. న్యూఢిల్లీలో జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన డాక్టర్ జితేంద్ర సింగ్, 2014లో దేశంలో కేవలం 350 స్టార్టప్‌లు మాత్రమే ఉండగా, నేడు ఆ సంఖ్య రెండు లక్షలు దాటిందని, స్టార్టప్ ఇకోసిస్టమ్‌లో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో నిలిచిందని మంత్రి పేర్కొన్నారు.

**బైట్ .. జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి**

**NSD**

**RAJIV - ANIMAL WELFARE CONFERENCE:**

దేశంలోని ఫార్మాస్యూటికల్  బయోటెక్నాలజీ రంగాలను బలోపేతం చేయడంలో పరిశోధనలు, ఆవిష్కరణల ప్రాముఖ్యతను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన 'లాబొరేటరీ యానిమల్ వెల్ఫేర్: పాలసీస్ అండ్ బెస్ట్ ప్రాక్టీసెస్' జాతీయ సదస్సులో ప్రసంగించిన ఆయన, శాస్త్రీయ ప్రయోగాలలో ఉపయోగించే జంతువుల పట్ల మానవీయంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం కింద ఏర్పాటు చేసిన 'కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సూపర్విజన్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ ఆన్ యానిమల్స్', విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, పరిశోధనా సంస్థల్లోని జంతు ప్రయోగశాలలను నియంత్రించడంలో  పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి తెలిపారు.

**NSD**

**SC-CBI-TN TRANSFORMERS:**

తమిళనాడులో 2021 నుండి 2023 మధ్య మాజీ విద్యుత్ శాఖ మంత్రి వి. సెంథిల్ బాలాజీ పదవీ కాలంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న 397 కోట్ల రూపాయల ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు కుంభకోణంపై సిబిఐ విచారణకు ఆదేశిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు ఈరోజు నిరాకరించింది. 45 వేల డిస్ట్రిబ్యూషన్

ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలన్న హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఆ విజ్ఞప్తిని తోసిపుచ్చింది.

**NSD**

**REV. INDIA-ODI RANKINGS:**

నేడు విడుదల చేసిన వార్షిక అప్‌డేట్ ప్రకారం, ఐసీసీ (ICC) పురుషుల వన్డే టీమ్ ర్యాంకింగ్స్‌లో భారతదేశం తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే, రెండో స్థానంలో ఉన్న న్యూజిలాండ్‌పై భారత్‌కు ఉన్న ఆధిక్యం ఎనిమిది పాయింట్ల నుండి ఐదు పాయింట్లకు తగ్గింది. భారత రేటింగ్ 119 నుండి 118కి ఒక పాయింట్ తగ్గగా, న్యూజిలాండ్ రెండు పాయింట్లు మెరుగుపరుచుకుని 113కి చేరుకుంది. పురుషుల టీ20 ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లోనూ భారత్ నంబర్ 1 స్థానాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే.

**NSD**

**SANJIO EP-I 11-05-2026**

**PM - SOMNATH**

Prime Minister Narendra Modi has said that Somnath stands tall and eternal and showcases the country's civilisational courage and unbroken devotion. Mr Modi today participated in Somnath Amrut Mahotsav, marking 75 years since the inauguration of the restored Somnath Temple in Gujarat. In a social media post, Mr Modi said that the waving flag at the holy Somnath Temple is a symbol of the victory of the faith of Bharat and also a divine proclamation of the collective consciousness of millions of Indians. He said that this flag will forever celebrate the glory of the country and continue to inspire every citizen. The Prime Minister said, a thousand years ago, the first of many attacks on Somnath took place. Mr Modi said, those who kept engaging in such attacks believed that they could shatter the ethos of country's land but they were wrong. He added, the doors of the newly rebuilt Somnath Temple opened in the presence of the then President Dr. Rajendra Prasad, proclaiming to the world that while the attackers have faded into the dust of history, the soul of Bharat endures.

**<><>DIPENDRA/1639**

**SANJIO EP-I 11.05.2026**

**GOVT - PETROLEUM PRODUCT**

The government today informed that there is no shortage of any petroleum products and India has a stock of 60 days of crude oil, 60 days of Natural Gas and 45 days of LPG. This was informed during the 5th meeting of the Informal Group of Ministers on West Asia chaired by Defence Minister Rajnath Singh in New Delhi. The meeting took stock of the latest developments in the conflict, and discussed ways to bolster country's readiness to ensure its minimum effect on the people. India is among the few countries where petroleum prices have held steady through this period of global volatility even after more than 70 days since the conflict started. During the meeting, it was informed that the foreign exchange reserves stand at a comfortable 703 billion US dollars. India is the world's third largest oil refiner and fourth largest exporter of petroleum products, exporting to over 150 countries and is meeting domestic demand in full. The Ministers were informed that there is a surplus amount of essential commodities for the people and the present conservation is intended towards long-run capacity building if the crisis

prolongs. The government said that the supply management has been good, and the people need not panic or resort to over purchase of fuel and other products.

Defence Minister Rajnath Singh directed the officials to take concrete steps to implement the Prime Minister Narendra Modi's appeal at the ground level. The Prime Minister had exhorted the people to reduce petrol and diesel consumption by using metros and public transport and opting to car pooling. He had also urged the citizens to help conserve foreign exchange reserves by refraining from unnecessary foreign travel, choosing domestic tourism and celebrations within India, and avoiding non-essential gold purchases for a year. The Prime Minister urged the farmers to reduce chemical fertiliser usage by 50 per cent, move towards natural farming practices, help protect soil health and reduce import dependence, and encourage wider adoption of solar-powered irrigation pumps instead of diesel pumps in agriculture.

Defence Minister Rajnath Singh emphasized that Ministries and states must identify, measures to institutionalise fuel efficiency, public awareness, and responsible consumption behavior in a coordinated manner. The Minister underlined that the primary focus for India during the current phase is to ensure that energy flows remain uninterrupted, economic stability is maintained, and maritime trade routes remain secure. He directed all stakeholders to remain vigilant to deal with every situation. Mr Singh highlighted the urgent need for the country to accelerate the process of transforming its energy mix, rapidly expanding renewable-based alternative energy sources, and identifying more reliable and diversified energy supplies. He called for re-evaluation of strategic reserve requirements to tackle issues arising out of supply chain disruptions, with future energy security in mind. He also stressed the need to focus on strategic crisis anticipation, early warning assessment, scenario planning, and timely whole-of-government preparedness. The meeting was attended by Union Ministers J P Nadda, Ashwini Vaishnaw, Hardeep Singh Puri Kiren Rijiju, K Rammohan Naidu, Sarbananda Sonowal and Dr Jitendra Singh.

**<><>BHANU/DIPENDRA/1720**
**SANJIO EP-I 11.05.2026**

**FUR REV JITENDRA SINGH- TECH DAY**

Union Science and Technology Minister Dr Jitendra Singh urged citizens to abide by the 7 powerful appeals made by Prime Minister Narendra Modi to the people of the country amid global crisis. **Prime Minister Modi had made seven appeals to citizens yesterday including prioritising work from home wherever possible, reducing fuel consumption, avoiding foreign travel for a year, and adopting Swadeshi products. He had also urged the citizens to cut down cooking oil consumption, moving towards natural farming, and avoiding unnecessary gold purchases.** Addressing a programme on the occasion of National Technology Day in New Delhi, Dr Jitendra Singh said that the day recalls the achievements of the Pokhran explosion that happened in 1998. Dr Singh highlighted that in the last one decade India's defence production has gone up by 174 times to 1.54 lakh crore and defence exports have gone up 34 times in just one decade. He also emphasized the need to further strengthen public private relationships. The Minister noted that in 2014, the country had just around 350-startups but today the country has more than two lakh start-ups and stands at the 3rd position in the world start-up ecosystem.

**BYTE- DR JITENDRA SINGH**

Principal Scientific Adviser, Prof. Ajay Kumar Sood said that on this day in 1998, India announced itself to the world as a self-reliant scientific power at Pokhran. He noted that it was not merely about strategic capability but was a statement highlighting the depth of Indian science, the courage of Indian institutions. Mr Sood said that National Technology Day serves as a reaffirmation of that conviction that research in this country delivers outcomes of the highest order. He mentioned that this time around 14 ministries and departments are celebrating the occasion under the theme Building India's Innovation Ecosystem for Viksit Bharat. He stressed that grand challenges like climate change, water security, healthcare, energy transition, frontier technologies in AI, and semiconductors demand technological convergence. Exemplifying Anusandhan National Research Foundation, deeptech and AI missions, quantum and semiconductor missions, Mr Sood said that the country is developing an architect for innovation that only few countries can match.

**<<<>>> PRIYA/1726**

**SANJIO:HC EP-I 11.05.2026**

**PUDUCHERRY-SWEARING IN**

Arrangements are underway for the swearing-in ceremony of NDA leader N. Rangasamy as the Chief Minister of Puducherry. Lieutenant Governor K. Kailashnathan will administer the oath of office at a function to be held at Lok Nivas on Wednesday. Our correspondent reports, Union Minister and BJP election in charge Dr Mansukh Mandaviya, BJP National President Nitin Nabin, BJP Puducherry in-charge Nirmal Kumar Surana and State BJP President V. P. Ramalingam will also participate in the swearing-in ceremony. Senior BJP leaders who arrive in Puducherry tomorrow evening will be accorded a grand reception at the airport, followed by a vehicle rally. During the visit, Mr Nabin will also meet the newly elected BJP MLAs of the Union Territory and hold discussions with party office-bearers and legislators at the party headquarters.

**<><> Bibin S Nath, Puducherry, MAIL, 1550 HRS**

**BS DP-I 11.05.2026**

**RAJIV - ANIMAL WELFARE CONFERENCE**

Union Minister for Fisheries, Animal Husbandry and Dairying and Panchayati Raj, Rajiv Ranjan Singh today highlighted the importance of research and innovation in strengthening country's pharmaceutical and biotechnology sectors. Addressing the National Conference on Laboratory Animal Welfare: Policies and Best Practices in New Delhi, Mr Singh stressed the need to ensure humane treatment of animals used in scientific experiments. The Minister said the Committee for Control and Supervision of Experiments on Animals (CCSEA), constituted under the Prevention of Cruelty to Animals Act, plays a key role in regulating and monitoring animal experimentation facilities in universities, hospitals and research institutions. He said the committee's objective is to ensure that animals face minimum discomfort during research and testing processes.

**<><>ROHAN/AMAN/1348 HRS**

**SC-CBI-TN TRANSFORMERS**

The Supreme Court today refused to interfere with the Madras High Court order directing a CBI probe into the alleged 397-crore rupee scam in the procurement of transformers in Tamil Nadu during the tenure of former Electricity Minister V Senthil Balaji between 2021 and 2023. A bench comprising Justices Vikram Nath and Sandeep Mehta declined to entertain the plea challenging the High Court's direction for a CBI inquiry into the alleged irregularities in the purchase of 45-thousand distribution transformers. During the hearing, senior advocate Siddharth Dave, appearing for a Tamil Nadu Generation and Distribution Corporation(TANGEDCO) official, argued that there was no specific prayer before the High Court seeking a CBI investigation and termed the proceedings politically motivated. However, the apex court observed that courts are empowered to order such probes if circumstances warrant. While dismissing the plea, the Supreme Court said the investigation should proceed independently without being influenced by any observations made by the High Court. On April 29, the Madras High Court had ordered the CBI to conduct a fresh investigation into the alleged irregularities and directed the Directorate of Vigilance and Anti-Corruption to hand over all related documents to the central agency within two weeks. The High Court also asked TANGEDCO, the DVAC and the Tamil Nadu government to fully cooperate with the probe.

**<><><> TAPAN/PTI/1654**